# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం | 9 | జూన్ | 2025 | పేజీలు: 2




## బాధిత కుటుంబాల పరామర్శ

### ఆర్థిక సహాయం అందజేసిన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ జూన్ 8( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ మండలం శంభుగూడ, ఘన్ పూర్ గ్రామాలలో వివిధ కారణాలతో మృతి చెందిన సెడ్మాకి పూలాజీ, శశికళ కుటుంబ సభ్యులను ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల చొప్పున ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పటేళ్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# ఐటిడిఏ పరిధి మంచిర్యాలకు వచ్చిందా?

### రాకముందే వసూలు మొదలు పెడుతున్నారా? గిరిజన చట్టానికి లోబడి ప్రత్యేక కోర్టు ఉంది అనే విషయాన్ని మర్చిపోయారా?



బెల్లంపల్లి, జూన్ 08(ప్రజాజ్యోతి) గిరిజన చట్టానికి లోబడి సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక కోర్టు, ప్రత్యేక అధికారి ఉన్నారు అనే విషయాన్ని మర్చిపోయారా? ఆపదలో ఉన్న వారిని అలుసుగా చేసుకొని ఐదు పది ఆశించే వారికి లొంగిపోయి ఆశతో డబ్బులు ఏమైనా సమర్పించుకుంటున్నారా? తస్మాత్ జాగ్రత్త! ఒక్కసారి పూర్తిగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోండి. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు పై స్థాయి నుండి ఇంకా విధివిధానాలు కానీ నియమ నిబంధనలు కానీ పూర్తిగా కింది కోర్టు కు రాలేదనే విషయాన్ని గ్రహించి మీ మీ తదుపరి కార్యాచరణ చేసుకోగలరు. 1/70 యాక్టు పరిధిలో ఉన్న భూములకు కర్త, కర్మ, క్రియ ఉట్నూరు ఐటిడిఏ కోర్టు అనే విషయాన్ని మర్చిపోకండి. ఎవరైనా ఏమైనా విషయం చెబితే వెంటనే నమ్మకుండా మీకు తెలియని యెడల అవగాహన ఉన్న వ్యక్తులను అడిగి సరైన సలహా, సూచన

..మిగతా 2లో

## మిరుగుతో మెరుగైన చేపల వ్యాపారం

### ఎగబడి కొంటున్న జనం



**ఖానాపూర్ జూన్ 8( ప్రజా జ్యోతి)** ప్రతి సంవత్సరం జూన్ మాసంలో వచ్చే మిరుగు నాడు (మృగశిర కార్తె) చేపలు తింటే ఆరోగ్యం మెరుగుపడుతుందన్న ఆనవాయితీతో






# మిరుగుతో మెరుగైన చేపల వ్యాపారం

**మొదటి పేజీ తరువాయి...**

ఆదివారం నిర్మల్ జిల్లా తో పాటు ఖానాపూర్ మార్కెట్లో చేపల కొనుగోళ్లకై జనాలు ఎగబడి నారు ప్రత్యేకంగా చేపలు తినాలన్న తలంపుతో మిరుగు మాసంలో తింటే ఆరోగ్యం మెరుగవుతుందని పూర్వీకులు చెప్పిన మాటల్ని తూచా తప్పకుండా ప్రతి ఏడు చేపలను వండుకొని తినడంతో పాటు చేప పిల్లల్ని ఆరోగ్యపరంగా ఉచితంగా మింగిస్తారు రుతుపవనాల ప్రవేశంతో వాతావరణం లో పలు మార్పులు రాగా ఈ ప్రభావం ఆరోగ్యం పై పడుతుందని దీంతో జనాలకు జలుబు దగ్గు శ్వాసకోశ సమస్యలు వస్తాయని చేపల్లో ఉండే ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్లు విటమిన్ డి వంటి పోషకాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి చేపల్లో ఉండే ప్రోటీన్లు మన శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి అన్నది దీంతో ఎముకలు దంతాలు బలపడ డానికి తోడ్పడతాయని పెద్దలతో పాటు వైద్య పరంగా వాతావరణ మార్పుల వల్ల వచ్చే ఈ సీజన్లో తప్పకుండా చేపలు తినాలన్న భావం ప్రజల్లో ఉంది దింతో మిరుగు (మృగశిర కార్తె )రోజు చేపల కోసం ఉదయం నుండి సాయంత్రం వరకు బారులు తీరి చేపలు కొనడం వల్ల ఈరోజు రేట్లను కూడా భారీగానే పెంచుతారు సాధారణ చేపలు వంద వంద యాభై రూపాయలు కిలో ఉండగా ఆదివారం మిరుగు కావడంతో 200 రూపాయలకు కిలోపైన అమ్మకాలు జరిగాయి అయినా అధిక ధరను లెక్కచేయకుండా ప్రజలు చేపలు కొనుక్కున్నారు నిజానికి మాంసకృతుల్లో చికెన్ మటన్ కన్నా, చేపల కన్నా రుచికరమైనది ఏది లేదని పైగా ధర కూడా తక్కువేనని ప్రజలు వ్యాఖ్యానించారు



## వివాహం.. జరగడం పట్ల కుటుంబాల సంతోషం

### బాల్య వివాహాల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించిన అధికారులు

**ఖానాపూర్ జూన్ 8( ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మేడంపల్లి గ్రామంలో ఆదివారం బాల్య వివాహం జరగనున్నట్లు పలువురు 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం అందించారు. గ్రామానికి చెందిన మైనర్ యువతి వివాహం అదే గ్రామానికి చెందిన యువకుడితో జరిపిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. దీంతో ఐసీపీఎస్, ఐసీడీఎస్, పోలీస్ శాఖ అధికారులు శనివారం రాత్రి గ్రామానికి చేరుకుని మైనర్ యువతికి బాల్యవివాహాన్ని చేయవద్దని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. దీంతో కుటుంబీకులు పలు ధ్రువపత్రాలైన ఆధార్కార్డు, బోనఫైడ్ ఆధారంగా యువతి మైనర్ కాదని పెళ్లికి అర్హురాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఆదివారం యధావిధిగా వివాహాన్ని జరిపించారు. దీంతో నిలిచిపోతుందనుకున్న వివాహం జరగడంతో ఇరు కుటుంబాలు ఊపిరిపీల్చుకున్నారు మైనార్టీ తీరని బాలబాలికలకు వివాహాలు చేయరాదని ఇది బాల్య వివాహంతో పాటు చట్టరీత్యా తప్పు చేసిన వాళ్ళు అవుతారని ఖానాపూర్ అధికారులు మేడంపల్లి గ్రామస్తులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు బాల్య వివాహాలు చేసిన ప్రేరేపించిన శిక్షార్హులు అవుతారని వివరించారు

# కుల మతాలు బంధు పక్షపాతం ఉండరాదు





### రాష్ట్ర మానవ హక్కుల సంఘ అధ్యక్షులు అత్రం భుజంగరావు హెచ్ఆర్ఎఫ్ ఉమ్మడి జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం

**ఖానాపూర్ జూన్ 8 (ప్రజా జ్యోతి)** కుల మతాల బంధు ప్రీతి పక్షపాతం లేకుండా బాధితుల పక్షాన నిలబడాలని రాష్ట్ర శాఖ అధ్యక్షులు అత్రం భుజంగరావు అన్నారు ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మానవ హక్కుల వేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఆదివాసి భవనంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావుముఖ్య అతిథిగా హాజరయ్యారు హక్కులకు భంగం కలిగినప్పుడు స్పందించటమే మానవ హక్కుల కార్యకర్తల ధ్యేయంగా ఉండాలని,ఏదైనా సమస్యపై నిజానిర్ధారణ చేశాకే మాట్లాడాలని కోరారు వక్తలు పలు విషయాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులపై న్యాయవాది, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హెచ్ఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ రంజిత్ కుమార్ వివరించారు. మానవ హక్కుల వేదిక అవగాహన %-% ఆచరణ రూపాలు..అనే అంశంపాయి ఉమ్మడి వరంగల్ జిల్లా హెచ్ఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వి. దిలీప్ అవగాహన కల్పించారు. సామాజిక జీవితం పౌర బాధ్యత..టి హరికృష్ణ,మానవ హక్కుల భావన, చరిత్ర అంశంపై రాష్ట్ర అధ్యక్ష ఆత్రం భుజంగరావు,ప్రధాన కార్యదర్శులు డా. ఎస్ తిరుపతయ్య లు వివరించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్,సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆత్రం సుగుణక్క ప్రత్యేక ఆహ్వానితురాలుగా హాజరై భారత రాజ్యాంగం, మహిళల హక్కులను వివరించారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన హెచ్ఆర్ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సుజిత్ ఖాన్, వెంకటేశ్వర్,అవినాష్,సిడం తిరుపతి, నగేష్,శ్యామ్ రావ్,జ్ఞానేశ్వర్, జ్యోతిరాం,రంగయ్య, జగన్ సభ్యులు,వివిధ ప్రజా సంఘాల నాయకులు నేతవత్ రాందాస్, సిడం జంగు దేవ్,గేడం గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన రోగుల పరామర్శించి, చికిత్స తీసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్









**ఖానాపూర్ జూన్ 8( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని ఆదివారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సందర్శించి అక్కడి రోగులను పరామర్శించారు అనంతరం తాను సైతం చికిత్స పొందారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలను అందిస్తుందని అన్నారు. అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్సలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యేబొజ్జు పటేల్ కోరారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.